లక్ష్మీనర్సింహస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, తదితరులు

వైభవంగా లక్ష్మీనర్సింహ స్వామి కల్యాణం

శంషాబాద్ రూరల్, మే 22 : శంషాబాద్ పట్టణంలోని నర్సింగ్ మందిర్ దేవాలయంలో లక్ష్మీనర్సింహ స్వామి జయంతి సందర్భంగా బుధవారం వైభవంగా కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ స్వామి వారి కల్యాణం నిర్వహించడం ఇక్కడి ప్రజలు చేసుకున్న పుణ్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ సుష్మారెడ్డి, రాష్ట్ర నాయకుడు గణేశ్ గుప్త, కౌన్సిలర్లు అనిల్ కుమార్, రేఖగుప్త, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్, మహేందర్‌రెడ్డి, కొన్నముల్ల శ్రీనివాస్‌లతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

కాటేదాన్ పారిశ్రామిక వాడలోని కార్యాలయంలో పర్స సత్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భూపాల్, తదితరులు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

మైలార్‌దేవ్‌పల్లి, మే 22 : పేదల పక్షాన పోరాడిన మహనీయుల ఆశయాల సాధన కోసం నేటి యువత నడుంబిగించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ పిలుపునిచ్చారు. బుధవారం కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలోని సీఐటీయూ కార్యాలయంలో కార్మిక నాయకుడు, ఆదర్శ మూర్తి పర్సా సత్యనారాయణ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాల్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పర్స సత్యనారాయణ కీలక పాత్ర పోశించి భూమి కోసం, భూక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేగా పనిచేసి సొంత ఇల్లు కూడా సంపాదించుకోకుండా ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రమోహన్, కోశాధికారి కవిత, ఉపాధ్యక్షులు రుద్రకుమార్, సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, జిల్లా కమిటీ సభ్యులు శేఖర్, బుగ్గ రాములు, ఎల్లయ్య, వీరయ్య, ప్రవీణ్, పెంటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్ ముదిరాజ్ సేవలు చిరస్మరణీయం



మాజీ సర్పంచ్ వెంకటేశ్ ముదిరాజ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నేతలు

మణికొండ, మే 22 : బండ్లగూడ గ్రామ మాజీ సర్పంచ్ బొర్ర వెంకటేశ్ ముదిరాజ్ సేవలు చిరస్మరణీయమని వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. బుధవారం వెంకటేశ్ ముదిరాజ్ 14వ వర్ధంతిని పురస్కరించుకుని ఇందిరమ్మకాలనీలోని ఆయన విగ్రహానికి బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ సతీమణి కార్పొరేటర్, సహచర కార్పొరేటర్లు లతా, సంగారెడ్డి, నాయకులు శ్రీనాథ్, అస్లాం, ఖాజ, సంపత్, రఘురాజ్, చారి, సత్యనారాయణ, రాజేశ్, మహేందర్, వసంత, వినోద, మధుసూధన్ రెడ్డి, ప్రవీణ్‌ముదిరాజ్, సంతోష్, ప్రశాంత్, నరేశ్ గౌడ్, వెంకటేశ్, శశి, సందీప్, హరీశ్ రెడ్డి, అరవింద, దిన్ను అజయ్, తేజ కుటుంబ సభ్యులు నివాళులర్పించారు.

మురుగు పరుగు.. పట్టింపు కరువు

ఆదర్శనగర్ కాలనీలో రోడ్డుపై ఏరులైపారుతున్న డ్రైనేజీ మురుగు

మైలార్‌దేవ్‌పల్లి, మే 22 : అధికారులు, శాఖల మధ్య సమన్వయ లోపం ప్రజల పాలిట శాపంగా మారుతుంది. ప్రధాన రహదారిపై మురుగునీరు ఏరులై పారడంతో పాటు రోడ్డంతా గుంతల మయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని ప్రజలు పలుమార్లు మొరపెట్టుకున్నా అధికారులు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఆదర్శ కాలనీ, శ్రీరామ్‌నగర్, మధుబన్ కాలనీ, పద్మశాలిపురం, ఆరాంఘర్, దుర్గానగర్, కాటేదాన్ తదితర ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా మారింది. ఈ రోడ్లలో ప్రయాణించాలంటే ముక్కుము సుకొని వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని వాపోతున్నారు. టీఎన్‌జీవోస్‌కాలనీ నుంచి ఆదర్శ కాలనీ ప్రధాన రహదారి మీదుగా ప్రయాణించే శ్రీరామ్‌నగర్ కాలనీ, పద్మశాలిపురం, మధుబన్‌కాలనీ వాసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that my Client entered into an agreement for the purchase of the below mentioned schedule property from its owners **1) Smt. Sukanya Mittal, 2) Smt. Ranjana Maroli, 3) Sri. Rajesh Hamirwasia & 4) Sri. Rohitesh Hamirwasia** All are R/o. C/o. H.No. 44/1, Fairfield Layout Race Course Road, Bangalore, Karnataka-560001 as they being the legal heirs of **Late N. L. Hamirwasia and Late Smt. Savitri Devi Hamirwasia.**

If any body is having any objection, claim, interest, dispute for the above sale transaction, he/she/they may contact the undersigned with the documentary proof substantiating his/her/their objections/claims/ details of disputes within **Seven (7) days** from the date of this publication, failing which, my client will proceed to complete the sale transaction with the above owners as if there are no third party claims/ objections/ disputes in respect of the schedule property and thereafter no claims/ objections/ disputes will be entertained.

SCHEDULE OF PROPERTY

All that the Residential Flat No. 5-E, bearing Municipal No. 6-3-248/3/ ABC/ 5-E and PTIN NO. 1100612490, in Fifth Floor, of **"MARUTHI HEIGHTS"**, ad-measuring 2020 Sq. Feet and car parking 160 Sq. Feet, in ground floor, together with undivided share of land measuring 53.1 Sq. Yards or 44.39 Sq. Meters out of 4200 Sq. Yards, in premises bearing Municipal No. 6-3-248/3, A, B, C, Situated at Road No. 1, Banjara Hills, Hyderabad, Telangana State, and bounded by: NORTH : Flat No. 5-F, SOUTH : Open to Sky, EAST : Open to Sky, West : Corridor and Flat No. 5-D,

LAND BOUNDARIES

NORTH : Apartment Complexes, Dattasair Apartment & Gayatri Apartments, SOUTH : Residential Building H.No. 6-3-596/47/A, 1,2 & 3, EAST : Residential Building H.No. 6-3-596/45 & 46, WEST : Road No. 1, Banjara Hills.

PRAVEEN KUMAR KHATRI
ADVOCATE
204 & 205, 4-1-969/7 & 470, 2nd Floor, "Pushp", B-Block, Ahuja Estate, Abids, Hyderabad–500 001. M: 9489067436

వ్యాయామం చేయమంటే.. నిరుపయోగంగా ఓపెన్ జిమ్‌లు

ఎత్తుకెళ్లిపోయారు.!

పలుచోట్ల పరికరాలను ఎత్తుకెళ్లిన దుండగులు

పట్టించుకోని మున్సిపల్ అధికారులు

కోట్ల నిధులు దుర్వినియోగం

సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

ఇంజినీరింగ్ విభాగంలో అక్రమదారిలో నిధుల వెచ్చింపులు

అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. జనావాసాల నడుమ, నిత్యం ప్రజల ముందు కనిపించే కోట్లాది రూపాయలతో ఏర్పాటు చేసిన పరికరాలే మాయమవుతున్నాయంటే.. ఇక కనిపించని పరికరాలు ఎన్ని కోట్ల విలువైనవి మాయమవుతున్నాయోనని ప్రజలు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. కోట్లాది రూపాయల ప్రజాదనంతో ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలను ఎత్తుకెళ్లినా పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తున్నది. గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారా..? లేక అధికారులే మాయం చేశారా..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కోకాపేట చెరువుకట్టపై నిరుపయోగంగా ఉన్న ఓపెన్‌జిమ్, కనిపించకుండా పోయిన జిమ్ సామాగ్రి

మణికొండ, మే 22 : ప్రతి పౌరుడు నిత్యం వ్యాయామం చేస్తూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని సాగించాలన్న సంకల్పంతో మున్సిపాలిటీ సాధరణ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్‌జిమ్‌ల నిరర్వాహణ నిరుపయోగంగా మారింది. ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా గత బీఆర్ఎస్ సర్కారు కోట్లాది రూపాయల మున్సిపల్ నిధులను వెచ్చించి ప్రతి వార్డులో ఓపెన్ జిమ్‌లను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసింది. గత ఏడాదిన్నర కిందట నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డుల్లో ఒక్కో వార్డుకు సుమారు రూ.15లక్షల నిధులను వెచ్చించి ఈ ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశారు. కానీ అవి కేవలం కొన్నిచోట్ల మాత్రమే పనిచేస్తుండటం గమనార్హం. గత కొన్నాళ్లుగా వీటి పరిరక్షణను సంబంధిత ఇంజినీరింగ్ విభాగం యంత్రాంగం పట్టించుకోవడం వదిలేసింది. కోట్లాది రూపాయల ప్రజా సొమ్మును వెచ్చించిన అధికారులు జిమ్‌లను ఏర్పాటు చేయడమే తప్ప అవి పనిచేస్తున్నాయా? ప్రజలకు ఏ మేరకు ఉపయోగకరంగా ఉన్నాయనే అంశాలపై అధికారులు ఏనాడు కన్నెత్తి చూడకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. దాదాపు రూ.2.50కోట్ల నిధులతో ఏర్పాటు చేసిన ఈ జిమ్‌లు ప్రస్తుతం మున్సిపాలిటీ పరిధిలో చాలా చోట్ల నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట 3వ వార్డు పరిధిలోని చెరువు కట్టపై ఓపెన్ జిమ్‌ను అప్పట్లో అధికారులు ఏర్పాటు చేశారు. కానీ అది ఏర్పాటు చేసిన కొన్నిరోజులకే అక్కడ సామాగ్రిని కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిపోయారు. అప్పటినుంచి ఆ జిమ్ నిరుపయోగంగా మారింది. కేవలం కమీషన్ల కోసమే అధికారులు, కౌన్సిలర్లు కలిసి ఈ ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశారా..? అంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంజినీరింగ్ విభాగంలో కోట్లాది రూపాయల నిధులు అనవసరంగానే వెచ్చించి కమీషన్లు పంచుకుంటున్నారంటూ ప్రజలు మండిపడుతున్నారు. అనేక చోట్ల వేసిన రోడ్లనే మళ్లీమళ్లీ వేసి నిధులను బొక్కేస్తున్నట్లు వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదిలావుండగానే అదే క్రమంలో ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు కోసం అడ్డగోలుగా నిధులను వెచ్చించి ఇప్పుడు నిరుపయోగానికి దారి తీసేలా తయారు చేశారని కోకాపేట గ్రామప్రజలు ఆరోపిస్తున్నారు. జిమ్ ఏర్పాటు చేసిన రెండు నెలలకే అక్కడి సామాగ్రిని ఎత్తుకెళ్లి పోయారని, వాటిపై నేటికి మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అంటున్నారు. ఇలాంటి అక్రమదారి నిధుల వెచ్చింపులపై విజిలెన్స్ విచారణ జరుపాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

బంజారానగర్‌లో రోడ్డుపై నిల్చిన తాగునీరు

తాగునీరు లీకేజీ..

ఎర్రగడ్డ, మే 22 : బోరబండ బంజారానగర్ వద్ద తాగునీటి ప్రధాన పైప్‌లైన్ నుంచి గత 16 రోజులుగా పెద్ద మొత్తంలో నీటి లీకేజీ అవుతున్నది. మంగళవారం రాత్రి లీకేజీ భారీ వర్షానికి వచ్చే వరద నీటిని తలపించింది. బంజారానగర్ మెయిన్ రోడ్డుతో పాటు వినాయకరావునగర్, ఎస్సార్టీనగర్ బస్తీల్లోని వీధులు, రహదార్లు జలమయమయ్యాయి. ముఖ్యంగా బోరబండ రోజ్ బేకరీ నుంచి హాజీ మస్తాన్ వరకు ఉన్న ప్రధాన రహదారి పొడవునా నీరు నిలిచి పోవటంతో స్థానికులు ఇబ్బంది పడ్డారు. దాదాపు మూడు గంటల పాటు ఇదే పరిస్థితి. సంబంధిత అధికారులకు స్థానికులు సమాచారమిచ్చినా స్పందన కరువైంది. గత పదేండ్లలో ఇంతటి దారుణ పరిస్థితిని తాము ఎన్నడూ చూడలేదని స్థానికులు పేర్కొన్నారు. తాగునీరు ఏరులై పారుతుంటే అధికారులు పట్టించుకోకపోవటం విడ్డూరంగా ఉన్నదని మండిపడుతున్నారు. గత 16 రోజులుగా రోజు విడిచి రోజు పెద్ద మొత్తంలో తాగునీరు వృథాగా పోతున్నదని బస్తీలవాసులు పేర్కొన్నారు. అధికారులు ఇకనైనా మేల్కొని పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

నారాయణగూడ జలమండలి డీజీఎం సన్యాసీరావుకు వినతి పత్రం అందజేస్తున్న రామన్‌గౌడ్

తాగునీరు కలుషితం..

హిమాయత్‌నగర్, మే 22 : గత కొద్ది రోజుల నుంచి బస్తీలలో మంచినీటిలో మురికి నీరు సరఫరా అవుతున్నదని, శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు బుధవారం నారాయణగూడలోని జలమండలి కార్యాలయంలో డీజీఎం సన్యాసీరావు, మేనేజర్ మహేందర్‌రెడ్డిలను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత జి.రామన్ గౌడ్ మాట్లాడుతూ బగ్లీఖాన బస్తీలో నల్లా నీటిలో మురుగు నీరు సరఫరా కావడంతో ఆ బస్తీలో నివాసముండే ప్రజలు నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. హిమాయత్‌నగర్ వై జంక్షన్ ప్రాంతంలో డ్రైనేజీ పొంగి ప్రవహించడంతో స్థానికులు, పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. పురాతన పైపులైన్ల కారణంగా కలుషిత మంచినీటి సరఫరా అవుతున్నట్లు గుర్తించామని, పాత పైపులైన్ల స్థానంలో నూతన పైపులైన్ నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని డీజీఎం సన్యాసీరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేశ్, జక్కి, జైస్వాల్, తదితరులు పాల్గొన్నారు.

దళితుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించాలి

హిమాయత్‌నగర్, మే 22 : రాష్ట్రంలోని దళితుల సంక్షేమం కోసం అధిక నిధులు కేటాయించి అన్ని రంగాల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్‌పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. ఇటీవల మృతి చెందిన డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బందెల నర్సయ్య సంతాప సభ బుధవారం సాయంత్రం హిమాయత్‌నగర్‌లోని మఖ్దుం భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి దళితుల అభ్యున్నతి కోసం చివరి శ్వాస వరకు పోరాటం చేసిన నర్సయ్య సేవలు మరువలేనివన్నారు. డీహెచ్‌పీఎస్ గౌరవ అధ్యక్షుడు ఏసురత్నం, నాయకులు కందుకూరి రాజరత్నం, లక్ష్మణ్, డి.రాములు, లింగస్వామి, మహేశ్, కాంతారావు దినేశ్, తదితరులు పాల్గొన్నారు.

బంజారాహిల్స్‌లో జలమండలి జీఎం పర్యటన

బంజారాహిల్స్, మే 22 : వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలోని బంజారాహిల్స్ రోడ్ నెం 14లోని డీఏవీ స్కూల్ సమీపంలో మూడు రోజులుగా తీవ్రమైన మురుగు సమస్యపై ప్రజల ఫిర్యాదులతో జలమండలి జీఎం హరిశంకర్ బుధవారం పర్యటించారు. నందినగర్, వెంకటేశ్వరనగర్ బస్తీల నుంచి వచ్చే డ్రైనేజీ మొత్తం జీహెచ్‌ఎంసీకి చెందిన వరదనీటి లైన్‌లో కలుస్తున్నది. అయితే ఇటీవల కురిసిన వర్షాలకు భారీగా చెత్తాచెదారం పేరుకుపోవడంతో మురుగునీరు సాఫీగా వెళ్లకుండా మ్యాన్ హోళ్లు పొంగుతున్నాయని గుర్తించిన జలమండలి జీఎం సంబంధిత సిబ్బందిని పిలిపించి తక్షణమే లైన్ క్లియర్ చేయించి సమస్యను పరిష్కరించారు. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో వరదనీటి నాలాలో పూడికతీత చేపట్టక పోవడంతోనే ఈ సమస్య తలెత్తిందని మాజీ కార్పొరేటర్ భారతీనాయక్ ఆరోపించారు.

ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు.. సెలైన్లు పెట్టొద్దు

రోగులను అడ్మిట్ చేసుకోవద్దు

అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు

పేరుకుముందు డాక్టర్ అని ఉండకూడదు

క్లినిక్‌లు, ల్యాబ్‌లలో వైద్య ఆరోగ్యశాఖ తనిఖీలు

ప్రైవేట్ దవాఖానలలో తనిఖీలు చేస్తున్న అమీర్‌పేట్ ఎస్‌పీహెచ్ఓ డాక్టర్ రేవతి

జూబ్లీహిల్స్, మే 22 : ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు హాస్పిటల్స్‌పై వైద్యాధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ప్రైవేట్ దవాఖానల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఎస్‌పీ హెచ్ఓ డాక్టర్ రేవతి యూసుఫ్‌గూడతో పాటు అమీర్‌పేట్ క్లస్టర్ పరిధిలోని పలు ప్రైవేట్ దవాఖానలలో పోలీసులతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రైవేట్ క్లినిక్‌లు, ల్యాబ్‌లు, దవాఖానలు, ఫిజియోథెరపీ సెంటర్లు, ఈఎన్‌టీ, ఐ క్లినిక్‌లు, డయోగ్నస్టిక్ సెంటర్లు, ఆయుష్ సెంటర్లు నిబంధనల ప్రకారం తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నుంచి తప్పని సరిగా రిజిస్ట్రేషన్లు కలిగి ఉండాలని అధికారులు పేర్కొన్నారు. ఆయా వైద్య కేంద్రాలలో రోగుల నుంచి వసూలు చేసే ఫీజుల వివరాలను రిసెప్షన్ బోర్డులలో ప్రదర్శించాలని సూచించారు. రోగుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు పేరుకు ముందు డాక్టర్ అని రాసుకోకూడదని.. ఆయా డాక్టర్లు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని.. సెలైన్లు పెట్టడం.. రోగులను అడ్మిట్ చేసుకోవడం గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోగుల హక్కులు, బాధ్యతలు తెలిపే సూచిక బోర్డులతో పాటు వైద్యుల అర్హతలు తెలిపే నేమ్ ప్లేట్స్ విధిగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని ప్రైవేట్ దవాఖానలు, క్లినిక్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని వైద్య బృందం వెల్లడించింది.

అలరించిన కర్ణాటక సంగీత కచేరి

కేశవ మెమోరియల్ సంగీత కచేరి గానం చేస్తున్న చంద్రశేఖరన్ బృందం

హిమాయత్‌నగర్, మే 22 :ఈసంగీతంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పాట్నా హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నరసింహరెడ్డి, కేశవ్ విద్యాసంస్థల సొసైటీ వైస్ చైర్మన్ జె.నరసింహ రావు అన్నారు. వాగ్గేయకారుడు త్యాగరాజ స్వామి 257 జయంతి ఉత్సవాల సందర్భంగా బుధవారం సాయంత్రం నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ ఆవరణంలో డాక్టర్ స్వర్ణ మంగళపల్లి చంద్రశేఖరన్ బృందంచే కర్ణాటక సంగీత కచేరి వీనుల విందుగా సాగింది. సొసైటీ కార్యదర్శి అన్నదానం సుబ్రహ్మణ్యం, డైరెక్టర్ డాక్టర్ నాగేశ్వరరావు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ వి.శాంతి, తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలు.. బడిలోనే ఉండాలి..!

జూన్ 6 నుంచి బడిబాటకు ఏర్పాట్లు..

వారం ముందునుంచే బస్తీలలో కాంపెయిన్‌లు..

డ్రాపవుట్స్ లేకుండా చర్యలు..

ప్రొఫెసర్ జయశంకర్ పేరిట బడిబాట కొనసాగేనా..?

జూబ్లీహిల్స్, మే 22 : నూతన విద్యాసంవత్సరం 2024-25లో బడిబాటకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పాఠశాలల పునః ప్రారంభానికి వారం ముందునుంచే బడిబాట పట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. బస్తీలలో కాంపెయిన్‌లు నిర్వహించేందుకు కార్యాచరణ అమలు చేయనున్నారు. సర్కారు బడుల్లో అందిస్తున్న ఉచిత విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచితంగా రెండు జతల యూనిఫాం, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలపై విస్తృత ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు జూన్ 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో జూన్ 6 నుంచి బడిబాట కార్యక్రమం చేపట్టనున్నారు. ఇందులో భాగంగా బడీడు పిల్లలు బడుల్లోనే ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. డ్రాపవుట్స్ లేకుండా చూసేందుకు.. బాలికల విద్య మధ్యలో ఆపకుండా ఉండేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయనున్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అనేక సంస్కరణలతో సర్కారు బడులపై విశేష ఆదరణ పెరిగిన విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు దొరకని పరిస్థితి నెలకొనగా పేద విద్యార్థులు ప్రైవేట్ స్కూల్స్ నుంచి ప్రభుత్వ పాటశాలల బాట పట్టారు. ఈ నేపథ్యంలో విద్యా శాఖ అధికారులు బడిబాట కార్యక్రమంతో నూతన విద్యా సంవత్సరంలో అడ్మిషన్లకు శ్రీకారం చుట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

'జయశంకర్ బడిబాట'గా కొనసాగేనా..

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా విప్లవానికి తెరతీసిన 'జయశంకర్ బడిబాట' పేరిట ఈసారి బడిబాట కార్యక్రమం నిర్వహిస్తారా.? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గత తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ పేరుతో చేపట్టిన ఈ బడిబాట కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా నిలిపి తెలంగాణలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించాయి. కాగా ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ప్రొఫెసర్ జయశంకర్ పేరిట ఈ కార్యక్రమం కొనసాగేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

మైలార్‌దేవ్‌పల్లి, మే 22 : శివరాంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్లలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రాఘవేంద్ర కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి 12:30 గంటల వరకు, శివరాంపల్లి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1:30 నుంచి 3 గంటల వరకు, బాబుల్‌రెడ్డినగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి 4:30 గంటల వరకు ఫీడర్లలోని అన్ని ప్రాంతాలలో కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

తల్లీకూతురు అదృశ్యం

భర్తకు దేహశుద్ధి

ఖైరతాబాద్, మే 22 : ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో తల్లీకూతుళ్లు కనిపించకుండా పోయారు. ఏఎస్ఐ శ్రీరాములు తెలిపిన వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం.10లో నివాసముండే మహ్మద్ నవాజ్, అయేషా బేగంకు 12ఏండ్ల కుమార్తె ఉన్నారు. ఆమెకు గతంలోనే ఓ వ్యక్తితో వివాహం జరుగగా, అతడితో విడిపోయిన తర్వాత ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న నవాజ్‌ను వివాహం చేసుకుంది. అయితే ఈ నెల 21న బంజారాహిల్స్‌లోని తమ నివాసం నుంచి ఆటోలో ఆమె తల్లిగారింటికి బయలుదేరాడు. ఖైరతాబాద్ ఫ్లై ఓవర్ మధ్యకు చేరుకోగా తమను ఆటోడ్రైవర్ (భర్త) కిడ్నాప్ చేశారని, కాపాడాలంటూ అరించింది. చుట్టుపక్కల ఉన్న వాహనదారులు గమనించి ఆటోడ్రైవర్‌కు దేహశుద్ధి చేసి తల్లీబిడ్డలను మరో ఆటోలో పంపించి వేశారు. అయితే ఆటోడ్రైవర్ తానే ఆమె భర్త అని పరిచయం చేసుకోగా, వాహనదారులు అతన్ని వదిలేశారు. ఇదిలా ఉండగా, ఆటోలో బయలుదేరి ఆయేషా, ఆమె కుమార్తె సాయంత్రం వరకు కూడా ఇంటికి రాలేదు. బంధువులు, కుటుంబ సభ్యుల వద్ద ఆరా తీసినా ఫలితం లేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉరివేసుకుని వ్యక్తి మృతి

వెంగళరావునగర్, మే 22 : ఒంటరితనం భరించలేక ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఎస్.ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అమీర్‌పేటలోని ఈస్ట్ శ్రీనివాస్‌నగర్ కాలనీలో నివాసముంటున్న బాబా షర్ఫుద్దీన్(41)కు భార్యతో విడాకులు తీసుకున్నాడు. అప్పటి నుంచి తల్లిదండ్రుల వద్దే ఉంటూ మద్యానికి బానిసయ్యాడు. మంగళవారం రాత్రి ఉరివేసుకుని మృతి చెందాడు. జీవితంపై విరక్తితో ఆత్మహత్యకు పాల్పడుతున్నానని సూసైడ్ నోట్ రాసిపెట్టాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్సవ్ మేళాను ప్రారంభిస్తున్న నిర్వాహకుడు మీర్జా రఫీక్ బేగ్

గ్రేటర్‌లో కశ్మీరి అందాలు

ఖైరతాబాద్, మే 22 : గ్రేటర్‌లో కశ్మీరి అందాలు కనువిందు చేయనున్నాయి. ఖైరతాబాద్‌లోని హెచ్ఎండీఏ మైదానంలో ఏర్పాటు చేసిన సమ్మర్ ఉత్సవ్ మేళాను నిర్వాహకుడు మీర్జా రఫీక్ బేగ్ బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 11గంటల వరకు ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం కూల్చివేత

బంజారాహిల్స్, మే 22 :